**ప్రాతః కాలమున నిద్రలేస్తూనే రెండు అరచేతులను కనులకద్దుకొంటూ చదవ వలసిన శ్లోకము**

శ్లో ॥ కరాగ్రే వసతే లక్ష్మీ కరమధ్యే సరస్వతీ।
కరమూలే తు గౌరీ స్యాత్ ప్రభాతే కరదర్శనమ్॥

అర్థము – అరచేతియందు చివర లక్ష్మీదేవి, మధ్య మందు సరస్వతీదేవి, మొదలగు గౌరీ (పార్వతి)దేవి నివసింతురని యీా ముగ్గురమ్మలను నిద్రలేస్తూనే దర్శించాలి.

**ప్రాతః కాలమున నిద్రలేచిన వెంటనే భూమిపై పాదములు మోపుతూ చదువవలసిన శ్లోకము –**

శ్లో॥ సముద్ర వసనే దేవి పర్వత స్తన మండిత్
విష్ణుపత్ని నమస్తుభ్యం పదస్పర్శ క్షమస్వమ్॥

అర్థము – పై వసించిన సముద్రము గల ఓ భూదేవీ! పర్వతములే స్థనములుగా నొప్పు ఓ భూదేవీ! విష్ణుపత్నీ నీపై పాదము లుంచుతున్నందు నన్ను క్షమించు తల్లీ!

**స్నానము చేయునప్పుడు చదువ వలసిన శ్లోకము –**

శ్లో॥ గంగేచ యమునే,చైవ, గోదావరి, సరస్వతి
నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధ్ధి కురు॥

అర్థము – గంగ, యమున, గోదావరి, సరస్వతి మొదలైన నదీమ తల్లుల నీరు నేను స్నాము చేయు నీటియందు ఉండుగాక.

**ప్రతి రోజు అధ్యయనం చేయుముందు చదువవలసిన శ్లోకము–**

శ్లో॥ సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి।
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమేసదా॥

**భోజన సమయమందు చదువవలసిన శ్లోకాలు –**

అహం వైశ్వానరో భూత్వా
ప్రాణినాం దేహమాశ్రితః

ప్రాణాపాన సమాయుక్తః
పచామ్యన్నం చతుర్విధమ్॥

అర్థము – నేనే ప్రాణాపాన సంయుక్త మైన వైశ్వానరాగ్ని రూపములో సర్వ ప్రాణుల శరీరముల యందుండి నాలుగు విధములైన ఆహారాలను జీర్ణము చేయుచుందును.

అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణవల్లభే।
జ్ఞాన వైరాగ్య సిద్ధర్థ్యం భిక్షాందేహిచ పార్వతి॥

అర్ధము – శంకరుని ప్రాణ సతీ! అన్నపూర్ణమ్మ తల్లీ! నీవు సదా పూర్ణురాలవు. నాకు జ్ఞానము, వైరాగ్యము కలిగే భిక్షను ఓ పార్వతీ ప్రసాదించుము.

**ఇంటినుండి బయటకు వెళ్లునపుడు చదువవలసిన శ్లోకము**

వనమాలీ గదీ శార్‌ఙ్గీ శంఖీ చక్రీచ నందకీ।
శ్రీమన్నారాయణో విష్ణు ర్వాసుదేవోఽబిరక్షతు॥

అర్ధము శార్‌ఙ్గమను గధను, శంఖ, చక్రములను ధరించిన మరియు మెడలో వనమాలతో శోభిల్లుచున్నవాసుదేవుడు మిమ్ము రక్షించుగాక! అతడే శ్రీమన్నారాయణుడు, మరియు విష్ణుమూర్తి!

**రాత్రి నిద్ర పోయే ముందు శుఖనిద్రకై చదువ వలసిన శ్లోకము**

అగస్తిర్మార్గమాశ్చైవ, ముచి కుందో మహాబలః

కపిలో మునిరస్తీకః పంచైతే, సుఖశాయినిః

అర్ధము – మహామునీశ్వరులైన అగస్తుల వారిని, మార్గవుని మహాబలుడైన ముచికుందుని, కపిల మునిని, అటులనే ఆస్తీకుని తలచుకొని నిద్రించినచో సుఖనిద్ర కలుగును.

**నిద్రయందు ఎప్పుడైనా దుస్వప్నములు వచ్చినచో క్రింది శ్లోకములను చదువుకొనినచో వాటి ప్రభావమునశించును.**

అచ్యుతం కేశవం విష్ణు హరిం సోమం జనార్ధనమ్
హంసం నారాయణం కృష్ణం జపేత్ దుస్వప్న శాంతమ్॥

అర్ధము – అచ్యుతుని, కేశవుని, విష్ణుని, హరిని సోముని జనార్ధనుని, హంస గాయత్రిని, లేదా ప్రాణమును నారాయణుని, కృష్ణుని ధ్యానించవలెను.

**పూజ ముగించిన తరువాత చదువువలసిన శ్లోకము –**

యస్స్వస్మృత్యాచ నామోక్త్వాతపః పూజా క్రియాదిషు।
న్యూనం సంపూర్ణంతాం యాతి సద్యోవందే తమచ్యుతమ్॥

అర్ధము – ఓ! అచ్యుతా! నేను చేసిన పూజయందు గాని,
లేదా నామ జపమునందు గాని తప్పులున్నచో మన్నించుము.

10. **క్రింద చెప్పబోవు శ్లోకములను నిత్యము పఠించిన పాపనాశము జరిగి కలి ప్రభావము తగ్గిపోవును.**

1. అహల్యా, ద్రౌపదీ, సీతా, తారా, మండోదరి।
పంచకన్యాః స్మర్ త్రిత్యం మహాపాతక నాశనమ్॥

అర్ధము – అహల్య, ద్రౌపతీ , సీత, తార (వాలిభార్య), మండోదరి వీరిని పంచకన్యలు అంటారు. వీరిని తలచినచో పాపము నశించును.

2) అశ్వత్థామా, బిలర్వ్యాసాః హనువంచ విభిషణః
కృపః పరశురామశ్చ సప్తతేం, చిరంజీవినః

అర్ధము – అశ్వద్ధామను, బలిని, వ్యాసుని, హనుమంతుని, విభీషనుని, కృపుని, పరశురాముని యీ ఏడుగురును చిరంజీవులు, వీరిని స్మరించిన పుణ్యప్రదము.

3) పుణ్యశ్లోకో నలో రాజా పుణ్యశ్లోకో యుధిష్టరః
పుణ్యశ్లోకాచ వైదేహి పుణ్యశ్లోకో జనార్జనః

అర్ధము – నలచక్రవర్తి , యుధిష్టరుడు, అటులనే సీతాదేవి, జనార్ధనుడు వీరిస్మరణపుణ్యప్రదము

**సాయం సమయం మందు దీపము వెలిగించి చదువ వలసిన శ్లోకము**

శుభం కరోతి కళ్యాణం ఆరోగ్యం ధన సంపదః
శత్రుబుద్ధి వినాశాయ దీపజ్యోతి నమోస్తుతేః

అర్ధము – ఓ! దీప జ్యోతీ! మాకు ఆరోగ్యమును, ధన సంపదను కళ్యాణ శుభములను కలిగించుము. అటులనే చెడు బుద్ధిని నివారించుము.

**ప్రతీ రోజు రాత్రి పడుకునే ముందు విధిగా చెప్పుకోవలసిన శ్లోకం**

కరచరణ కృతం వాక్కాయజం కర్మజం వా
శ్రవణ నయనజం వామానసం వాపరాధమ్।

విహితమహితం వాసర్వమేతత్ క్షమస్వ
జయజయ కరుణా బ్ధే శ్రీమహాదేవ శంభో॥

ఓ పరమాత్మా! మనోవాకర్మల ద్వారా నేయు చెడు పనులను క్షమింపుము. అజ్ఞానము చే జ్ఞానేంద్రియ, కర్మేంద్రియాలచో నేను చేసే చెడుపనులను ఓ కరుణా సముద్రా క్షమింపుము.